క్లుప్తంగా

స్వామి వాహనం కోసం విరాళం


సింగరాయకొండ-స్వామి వాహనానికి మర్రి ఊడలతో తయారు చేసే తండ్లు కర్రలు

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాత సింగరాయకొండ శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో స్వామి పారువేట ఉత్సవ వాహనాన్ని మోసే తండ్లు కర్రలు విరగటంతో వీటి స్థానంలో సుమారు 80 వేల రూపాయల విలువ గల కొత్త కర్రలను దాత కొల్లూరి అశోక్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు తెలిపారు. మర్రి ఊడల ద్వారా వచ్చే కర్రలను స్వామి వాహనం మోయటానికి ఉపయోగిస్తారన్నారు. ఈ మేరకు దాత అశోక్‌కు పామర్తి మాధవరావు, ఇఓ పి. కృష్ణవేణి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో వచ్చే బ్రహ్మోత్సవాలకు ఈ తండ్లు కర్రలను సిద్ధం చేయనున్నట్లు వారు వివరించారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్

కందుకూరు అర్బన్: పట్టణంలోని పామూరు రోడ్డు ఆర్టీసీ బస్టాండు సెంటర్‌లో సురేష్‌రెడ్డి చికెన్ సెంటర్ నిర్వాహకులు సురేష్‌రెడ్డి తన తండ్రి సన్నారెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కమిషనర్ ఎస్. మనోహర్ గురువారం ప్రారంభించారు. కమిషనర్ మనోహర్ మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్న దాతలను అభినందించారు.

నేడు ఉపాధి హామీ ప్రజావేదిక

వెలిగండ్ల: ఉపాధి హామీ పథకం ప్రజావేదిక స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ టి.సుకుమార్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

మత సామరస్యానికి ప్రతీక ఉరుసు మహోత్సం


బాబా గంధాన్ని ఊరేగింపుగా తీసుకువెళుతున్న చిన మస్తాన్ దంపతులు

కనిగిరి రూరల్: శ్రీరామనవమి సందర్భంగా సాయిబాబా మందిరంలో ఉరుసు మహోత్సవం మతసామరస్యానికి, సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా వైభవంగా జరిగింది. నగర పంచాయతీ మాజీ చైర్మన్ ఎస్కే చినమస్తాన్ ఆధ్వర్యంలో సాయిబాబా ఉరుసు మహోత్సవాన్ని నిర్వహించారు. చిన మస్తాన్ ఇంటి వద్ద నుంచి భక్తి శ్రద్ధలతో సాయినాథున్ని గుర్రపు వాహనంపై జెండాలతో పట్టణ పురవీధుల్లో మేళ తాళాలు, బాణసంచా కాలుస్తూ వైభవంగా గ్రామోత్సవం సాగింది. మాజీ చైర్మన్ చిన మస్తాన్, ముంతాజ్ బేగం దంపతులు గంధాన్ని బాబా గుడిలో సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో అఖిల భారత వాసవీ సత్ర సముదాయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, సాయిబాబా దేవస్థాన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముత్యాల ధర్మ, కంటు గురవయ్య, ఈర్ల గురవయ్య పాల్గొన్నారు.

ట్రాక్టర్, బస్సు ఢీ


కర్రలోడును పక్కకి లాగిస్తున్న ఎస్సై

సింగరాయకొండ: ప్రమాదవశాత్తు ముందు వెళ్తున్న కర్ర లోడుతో ఉన్న ట్రాక్టరును ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో కర్ర లోడు రోడ్డు పై పడి సుమారు గంట సేపు ట్రాఫిక్ జాం అయింది. ఈ సంఘటన గురువారం రాత్రి 7.30 గంటల సమయంలో కందుకూరు వెళ్లే రహదారిలో కనుమళ్ల పంచాయతీ చిన్న కనుమళ్ల వద్ద జరిగింది. ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఎస్సై షేక్ ఫిరోజ్‌ఫాతిమా జేసీబీ సహకారంతో కర్రలను రోడ్డు పక్కకి లాగించి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు. ఏఎస్సై షేక్ మొహిద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

కమనీయం..రాములోరి కల్యాణోత్సవం

- కల్యాణోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్
- ఆలయాల్లో విశిష్ట పూజలు చేసిన ప్రజా ప్రతినిధులు


బాబా గుడిలోని సీతారాముల కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే బుర్రా


ఇమ్మడిచెరువులో పూజలు చేస్తున్న జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి


జమ్ములపాలెం: ప్రత్యేక అలంకరణలో సీతారాములు

కనిగిరి రూరల్: శ్రీరామనవమి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. టీటీడీ పాలకమండలి సభ్యుడు, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ లక్ష్మి దంపతులు గురువారం స్వగ్రామమైన శివపురంలో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించారు. పట్టణంలోని రాములవారి ఆలయంలో కల్యాణోత్సవం కనులవిందుగా సాగింది. ఆలయ ప్రధాన అర్చకులు ధూళిపాళ్ల మురళీ శర్మ, అజయ్‌కుమార్ శర్మ, తులసీశర్మల ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ వైభవంగా జరిగిన కల్యాణోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. ఏఎంసీ చైర్మన్ వైఎం సరితారెడ్డిని ఆలయ కమిటీ, కౌన్సిలర్ దేవకి సత్యావతి సన్మానించారు. కొత్తపేటలో కోదండ రామస్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, చిన రామిరెడ్డి, బత్తుల సుబ్బులు మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గఫార్‌లను సన్మానించారు. హనుమాన్ భజన సంఘం, పాతూరులో, బొడ్డు రాయి వద్ద, శంఖవరం, కొత్తూరులో, సాయిబాబా దేవస్థానాల్లో జరిగిన కళ్యాణోత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ వై సరితా ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వైఎం ప్రసాద్‌రెడ్డి, అఖిల భారత వాసవీ సత్ర సముదాయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల అధ్యక్షులు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, అట్లా రామచంద్రారెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు దేవకి సత్యావతి, దేవకి రాజీవ్, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ సునిత, ఇస్కాన్ కేంద్ర కమిటీ సభ్యుడు గుత్తి శ్రీధర్ సుజాత దంపతులు పాల్గొన్నారు.

పామూరు: శ్రీరామనవమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రాచూరివారి వీధి, సీఎస్‌పురంరోడ్డు, ఆకులవీధిలోని కోదండరామస్వామి దేవస్థానాలతో పాటు మండలంలోని గోపాలపురం, తూర్పు కట్టకిందపల్లె, బొట్లగూడూరు, తూర్పు కోడిగుడ్లపాడు, బలిజపాలెం గ్రామాల్లో అర్చకులు వేదమంత్రాలతో సీతారాముల మూలవిగ్రహ మూర్తులకు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం రుత్వికులు వేదమంత్రాలతో స్వామివార్ల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కల్యాణానంతరం గ్రామోత్సవం వైభవంగా సాగింది. ఆలయాల వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వెలిగండ్ల: మండలంలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయాలను విద్యుద్దీపాలు, పూలతో అలంకరించారు. తెల్లవారుజాము నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వెలిగండ్ల, ఇమ్మడిచెరువు, నడింపల్లి, నాగిరెడ్డిపల్లి, మొగళ్లూరు, రామగోపాలపురం, కొట్టాలపల్లి తదితర గ్రామాల్లో కల్యాణోత్సవాలు నిర్వహించారు. ఇమ్మడిచెరువులో జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో సీతారాముల కల్యాణ మహోత్సవాలు కన్నులపండువగా సాగాయి. గాయంవారిపల్లిలో సర్పంచ్ గాయం రామక్రిష్ణారెడ్డి, గాయం బలరామిరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. వాలిచర్లలో మాజీ మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు గాండ్లపర్తి ఆదినారాయణ, అంజలి దంపతులు కల్యాణం జరిపించారు. వెంగపల్లిలో రాయి వెంకటేశ్వరెడ్డి ఆధ్వర్యంలోను, తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ముక్క ఉగ్ర నరసింహారెడ్డి దంపతులు స్వామికి కల్యాణం జరిపించారు. ఆలయాల్లో అన్నదానాలు చేశారు.

పీసీపల్లి: మండలంలోని శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెదయిర్లపాడులో జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం- ఓకేరెడ్డి దంపతులు, ముద్దపాడులో ఎంపీటీసీ మూలె నారాయణరెడ్డి- సీతమ్మ దంపతులు, గోపవరపువారిపల్లిలో గోపవరపు పెద జానారెడ్డిల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా సాగింది. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. కల్యాణం అనంతరం భక్తులకు పానకం, వడపప్పు, ప్రసాదాలు అందజేశారు.

మర్రిపూడి: శ్రీరామనవమిని పురస్కరించుకుని మండలంలో అన్ని గ్రామాల్లో శుక్రవారం ఘనంగా పండుగ జరుపుకున్నారు. పండుగ సందర్భంగా దేవాలయాలల్లో అర్చకులు సీతారామలక్ష్మణ స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మర్రిపూడి కోదండరామస్వామి ఆలయంలోని అర్చకులు కొత్రా లక్ష్మణ్ణారాయణ శర్మ ఆధ్వర్యంలో స్వాముల వారి విగ్రహాలను పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలుచేశారు. ఆలయానికి భక్తులు చేరుకుని భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, భక్తి పాటలతో అలరించారు. భక్తులతో ఆలయాలు నిండాయి. పూజ అనంతరం దేవాలయాలల్లో వడపప్పు, పానకం, ప్రసాదాలు పంచిపెట్టారు.

సింగరాయకొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా గురువారం సీతారాముల కళ్యాణోత్సవం కార్యక్రమం అత్యంత కన్నుల పండుగగా జరిగాయి. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డు లోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానం, శ్రీరాంనగర్ లోని సీతారాముల దేవస్థానం, షిరిడీ సాయి మందిర్, పాకలలోని సాయిబాబా దేవాలయంలో, ఊళ్లపాలెం, శానంపూడిలో సీతారాముల కళ్యాణోత్సవం కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది.

టంగుటూరు: మండలంలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. జమ్ములపాలెంలోని రామాలయంలో అర్చకులు మూర్తి, టంగుటూరులోని కోదండరామస్వామి ఆలయం, పొందూరులోని సీతా రామచంద్ర స్వామి ఆలయాల్లో స్వామివారి కల్యాణం నిర్వహించారు. కల్యాణ దాతలు స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి వడపప్పు, పాన కం పంపిణీ చేశారు. వల్లూరులోని వల్లూరమ్మ ఆలయంలో ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు, ఉమాశంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ సుబ్బారావు, ట్రస్టు బోర్డు చైర్మన్ కాలె శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలోని పలు రామాలయాల్లో టీటీడీ పాలక మండలి సభ్యుడు, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం రాత్రి ప్రత్యేక పూజలు చేశారు. రామాలయం వీధిలోని రాములవారి దేవస్థానంలో, సాయిబాబా గుడిలో, చింతలపాలెంలోని రామాలయంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ విశిష్ట పూజలు చేసి, సీతారాముల కళ్యాణోత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు దేవకి సత్యావతి, దేవకి రాజీవ్, నక్కా ఉమాదేవి, పెన్నా నాగమ్మ, రామనబోయిన ప్రశాంతి శ్రీను, దేవరాజ్, అఖిల భారత వాసవీ సత్రసముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, దేవకి లక్ష్మీరంగయ్య, దరిశి సుబ్రహ్మణ్యం, గొంట్లా మల్లికార్జున, వాగిచర్ల వెంకటేశ్వర్లు, చక్కా వరప్రసాద్, చెన్నా సుబ్రహ్మణ్యం, వందన రాజ, నర్సింహారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం పలు చోట్ల ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల వేదికపై ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడారు.


మర్రిపూడి: కోదండ రామ స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం


సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు


పామూరులో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


మర్రిపూడి: విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణ


సింగరాయకొండ: కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు


పీసీపల్లిలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


వెంగపల్లిలో సీతారాముల కల్యాణం


కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, లక్ష్మీ దంపతులు

వాడ వాడలా రామయ్య కల్యాణం


రాజుపాలెంలో శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే మానుగుంట

- చలువ పందిళ్లలో కనులపండుగగా సీతారాముల కల్యాణ మహోత్సవం

కందుకూరు: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారాముల కల్యాణ వేడుకలు కన్నులపండుగా సాగాయి. పట్టణంలోని ముత్తరాసిపాలెంలో రామాలయం వద్ద రాములవారి కల్యాణం వైభవంగా జరిగింది. ప్రత్యేక అలంకరణలో, వేదమంత్రోచ్చారణ మధ్య సాగిన కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. స్థానిక నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.మత్స్యకార సంఘం అధ్యక్షుడు కొంగల నాగరాజు, సంఘం సభ్యులు నరశింగరావు, కోటేశ్వరరావు, శ్రీనివాసులు, రమేష్‌బాబు ఆలయకమిటీ సభ్యులు హరి, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు. పెద్దబజార్‌లోని రామాలయం, ఎల్‌ఐసీ కార్యాలయం వద్ద ఆంజనేయస్వామి దేవస్థానం, కోవూరు, పామూరు రోడ్డులోని రామాలయాల వద్ద స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని స్వామిని దర్శించుకున్నారు.

ఉలవపాడు: మండల పరిధిలో శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించారు. రాజుపాలెంలోని రత్నసాయి సురక్షిత మందిరంలో జరిగిన శ్రీరామనవమి వేడుకలలో కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉలవపాడులోని అంబేడ్కగర్, ఆర్యవైశ్య కాలనీల్లోని జలు నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

కందుకూరు అర్బన్: కనిగిరోడ్డులోని ఎల్‌ఐసీ ఆఫీసు ఎదురుగా ఉన్న భక్త అంజనేయ స్వామి విగ్రహం విగ్రహం వద్ద, నందావారి వీధిలోని రామాలయంలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు తీర్థప్రసాదాలు, వడపప్పు, పానకం భక్తులకు అందజేశారు. కార్యక్రమాల్లో మురారిశెట్టి వెంకటసుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

గుడ్లూరు: శ్రీరామనవమి వేడుకలను మండలంలోని ఘనంగా జరుపుకున్నారు. గుడ్లూరు,దారకానిపాడు, పూరేటిపల్లి, బసిరెడ్డిపాలెం, పోట్లూరు, మోచర్ల, రాళ్లపాడు, చేవూరు గ్రామాల్లో కల్యాణం కన్నులపండువగా సాగింది. భక్తులుకు ఆలయాల నిర్వాహకులు తీర్థప్రసాదాలు, పానకం పంచి పెట్టారు. కొన్ని గ్రామాల్లో అన్నదానాలు చేశారు.


కందుకూరు నందావారి వీధిలో శ్రీరాముల కల్యాణం


ముత్తరాసిపాలెంలో స్వామి కల్యాణ మహోత్సవం


భక్తులకు అన్నదానం

సర్పంచ్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించం

సింగరాయకొండ: స్థానిక సర్పంచ్ తాటిపర్తి వనజపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని పంచాయతీ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ తాటిపర్తి వనజ అని పంచాయతీ వార్డు సభ్యులు, దళిత సంఘాల నాయకులు కొనియాడారు. స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో, పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో సర్పంచ్ తాటిపర్తి వనజకు మద్దతుగా ఇరు వర్గాల వారు గురువారం వేర్వేరుగా విలేకరుల సమావేశం నిర్వహించారు. వార్డు సభ్యులు మాట్లాడుతూ సర్పంచ్ వనజ పంచాయతీ నిధులు 35 లక్షల రూపాయలు అక్రమంగా డ్రా చేసిందని కావున ఆమె చెక్ పవర్ రద్దు చేయాలని కోరుతూ సోమవారం స్పందనలో కలెక్టరుకు జనసేన నాయకులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. సర్పంచ్ తన సొంత నిధులతో ప్రతి సంవత్సరం వేసవిలో ఉచితంగా మినరల్ వాటర్ సరఫరా చేసేవారని, కోవిడ్ సమయంలో ప్రతి ఇంటికి నిత్యావసర వస్తువులు అందజేశారని గుర్తు చేశారు. వార్డు మెంబరు గంజి సుబ్బారావు మాట్లాడుతూ ఒక్క రూపాయి కూడా సర్పంచ్ తన ఖాతాకు మళ్లించలేదని.. నగదు డ్రా చేయలేదన్నారు. వాస్తవానికి పంచాయతీ అకౌంట్‌కు జమఅయింది 35 లక్షలు కాదని 32 లక్షల రూపాయలు మాత్రమేనన్నారు. వివిధ ఖాతాలకు చెల్లింపులు చేసింది కేవలం 25 లక్షలు మాత్రమేనన్నారు. వీటిలో 5 లక్షల రూపాయలు కరెంటు బిల్లుకు చెల్లించగా మిగిలిన 20 లక్షల్లో సగానికి పైగా పంచాయతీ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించక ముందు ప్రత్యేకాధికారుల పాలనలో ఖర్చు చేసిన బిల్లులకు సంబంధించి చేసిన చెల్లింపులని తెలిపారు. మిగిలిన మొత్తానికి సంబంధించి సుందర్‌నగర్‌లో మురుగుకాల్వల నిర్మాణం, పాత పోస్టాఫీసు సెంటర్, రాములమ్మకాలనీలో చేసిన అభివృద్ధి పనులు, శ్మశాన వాటికలో వేసిన కొత్త బోర్లు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద నిర్మించిన ప్రహరీ నిర్మాణం, జగనన్న లేఅవుట్ లెవలింగ్ పనులకు సంబంధించి ఎవరు పనులు చేశారో వారి వ్యక్తిగత ఖాతాలకు నగదు జమ చేశారే తప్ప సర్పంచ్ వ్యక్తిగత ఖాతాకు నగదు జమ చేసుకోలేదని వివరించారు. దళిత సర్పంచ్‌పై అసత్య ఆరోపణలు చేయడంతో పాటు ఈ అసత్యాలను సోషల్ మీడియా ద్వారా వైరల్ చేయడాన్ని ఖండించారు. వార్డు మెంబర్ షేక్ కరీం, సోమిశెట్టి సురేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ రాపూరి ప్రభావతి, చొప్పర వెంకన్న, వార్డు మెంబర్లు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వార్డు మెంబర్లు

విద్యార్థికి ఆర్థికసాయం

పామూరు: ఆటలాడుకుండా గాయపడ్డ విద్యార్థి చిందే బాలాజీకి మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆర్థికసాయం చేశారు. సంస్థ కార్యాలయ ఆవరణలో అధ్యక్షుడు ఆకుల మాల్యాద్రి, కన్వీనర్ వెండిదండి వెంకటేశ్వరరెడ్డి వైద్యఖర్చుల నిమిత్తం రు.5 వేల ఆర్థికసాయం అందజేశారు.


ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

నేడు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

పీసీపల్లి: వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్ యాదవ్ చేతుల మీదుగా చేయనున్నట్లు ఎంపీపీ అత్యాల జపన్య తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, గృహసారథులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

గుడ్లూరు: బైక్‌ను పందులు ఢీకొనడంతో దంపతులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన కందుకూరు-గుడ్లూరు ప్రధాన రహదారిలో గురువారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకి వెళితే..కనిగిరికి చెందిన సుబ్బారెడ్డి తన భార్య సురేఖతో కలిసి బైక్‌పై నెల్లూరు జిల్లా కోవూరుకు వెళ్లి తిరిగి కనిగిరి వెళుతుండగా బైక్ గుడ్లూరు దాటి పెట్రోలు బంకు వద్దకు వచ్చే సరికి పందుల గుంపు ఒక్క సారిగా రహదారి మీదకు వచ్చి బైక్‌ను ఢీకొన్నాయి. దీంతో దంపతులు ఇద్దరూ రోడ్డుపై పడ్డారు. సురేఖకు తీవ్ర గాయాలు కాగా సుబ్బారెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.


తీవ్ర గాయాలతో కోమాలోకి వెళ్లిన సురేఖ

అంకమ్మ తల్లి ఆలయ శిల్పకళ అద్భుతం

- ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి


ఆలయ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాహీధర్‌రెడ్డి

కందుకూరు అర్బన్: అంకమ్మతల్లి ఆలయ పునఃనిర్మాణంలో శిల్పకళ అద్భుతంగా ఉందని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా అంకమ్మతల్లిని ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ పైకప్పు పద్మాల శిల్ప సౌందర్యంగా అద్భుతంగా ఉందని, ఇదే తరహాలు మిగిలిన పద్మాలను కూడా చక్కగా తయారు చేయాలని శిల్పికి సూచించారు. ఆలయ నిర్మాణంలో మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రెండు మూడు రోజుల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రధాన స్థపతి ఆలయాన్ని సందర్శించి ప్రహరీ హద్దులను నిర్ణయిస్తారని తెలిపారు. గర్భగుడిని పరిశీలించి ఆలయ కమిటీ సభ్యులను అడిగి కొన్ని విషయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఎస్పీ కండే శ్రీనివాసులు, కమిటీ సభ్యులు తల్లపనేని వెంకటేశర్లు, పిడికిటి వెంకటేశ్వర్లు, ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, ఆవుల మాధవరావు, శ్రీనివాసరావు, విశ్రాంత ఎంపీడీఓ మాల కొండయ్య, ఏవిరావు, మాదాల మాల్యాద్రి పాల్గొన్నారు.